
బండ్లగూడలో ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్న మేయర్ మహేందర్ గౌడ్, తదితరులు


శంషాబాద్ మండలంలో ప్రచారం చేస్తున్న అధ్యక్షుడు చంద్రారెడ్డి, తదితరులు


శంషాబాద్ మున్సిపాలిటీ 6వ వార్డులో.. కౌన్సిలర్ ఆయిల్ కుమార్

# గులాబీ దూకుడు

## అభివృద్ధికి పట్టం కట్టండి

- ప్రచారంలో జోరు పెంచిన బీఆర్ఎస్
- నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటనలు
- ప్రత్యేక పూజలు, ర్యాలీల హోరు
- గులాబీమయంగా పల్లెలు, పట్టణాలు
- బీఆర్ఎస్ అభ్యర్థికి పెరుగుతున్న ఆదరణ
- ఇంటింటి ప్రచారంలో గులాబీ దళం

మణికొండ, నవంబర్ 23: రాజేంద్రనగర్ నియోజకవర్గంలో నాలుగోసారి బీఆర్ఎస్ పార్టీ అఖండమైన మెజార్టీతో విజయం సాధించడం ఖాయమని బీఆర్ఎస్ పార్టీ నార్సింగి మున్సిపాలిటీ అధ్యక్షుడు ఆర్.నర్సింహ, మున్సిపల్ వైస్‌చైర్మన్ వెంకటేశ్‌యాదవ్ తెలిపారు. ఇంటింటి ప్రచారంలో భాగంగా గురువారం మంచిరేవుల, కోకాపేట, నార్సింగి గ్రామాల్లో బీఆర్ఎస్ అభ్యర్థి ప్రకాశ్‌గౌడ్‌కు మద్దతుగా ప్రచారాన్ని నిర్వహించారు. కరపత్రాలు పంచుతూ కారు గుర్తుకు ఓటేసి అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు హరిశంకర్, రాజేశ్ యాదవ్, అరికె మల్లేశ్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

**మణికొండ మున్సిపాలిటీలో..**

బీఆర్ఎస్ పార్టీ ఇంటింటి ప్రచారంలో భాగంగా మణికొండ మున్సిపాలిటీలో గులాబీ శ్రేణులు ఇంటింటా పర్యటిస్తూ పోల్ చీటీలను పంపిణీ చేస్తూ ప్రచారాన్ని చేపట్టారు. కారు గుర్తుకు ఓటువేసి అత్యధిక మెజార్టీతో మరోసారి ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌ను గెలిపించాలని అభ్యర్థించారు. బీఆర్ఎస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ కె.రామకృష్ణారెడ్డి, పార్టీ అధ్యక్షుడు శ్రీరాములు, రాష్ట్ర ట్రేడ్ యూనియన్ ఉపాధ్యక్షురాలు లక్ష్మీశ్రీ, మహిళా విభాగం అధ్యక్షురాలు రూపారెడ్డి, మైనార్టీ విభాగం అధ్యక్షుడు బషీర్ ఆధ్వర్యంలో ఆయా వార్డుల్లో విస్తృతంగా ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు శ్రావణ్‌కుమార్, కుమార్, శ్రీకాంత్, లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

**ప్రకాశ్‌గౌడ్‌ను గెలుపించుకుందాం..**

బండ్లగూడ, నవంబర్ 23: కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మహేందర్ గౌడ్ తెలిపారు. మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం నిర్వహించారు.

**కారు గుర్తుకు ఓటేయాలి..**

శంషాబాద్ రూరల్, నవంబర్ 23: ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కే.చంద్రారెడ్డి ప్రజలను కోరారు. గురువారం మండలంలోని వివిధ గ్రామాల్లో జడ్పీటీసీ తన్వీరాజుతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్‌ను మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. రైతు బంధు, రైతు బీమా, ఆసరా పింఛన్లు, కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్, మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికి తాగునీరు అందించినట్లు తెలిపారు. గ్రామాల్లో అభివృద్ధి పనులకు భారీగా నిధులు కేటాయించి అభివృద్ధి చేశామన్నారు. మరోసారి ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్‌ను భారీ మెజార్టీతో గెలిపిస్తే సీఎం కేసీఆర్ మరోసారి అధికారంలోకి వచ్చి మరిన్ని అభివృద్ధి పనులు చేపడుతారని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకుడు గణేశ్ గుప్తా, నీరటి రాజుముదిరాజ్‌తో పాటు ఆయా గ్రామాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. అదే విధంగా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డులో స్థానిక కౌన్సిలర్ ఆయిల్ కుమార్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ గెలుపుతోనే నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందని వివరించారు.


ప్రచారంలో నేతలు

**జోరుగా ఇంటింటి ప్రచారం..**

మైలార్‌దేవ్‌పల్లి, నవంబర్ 23: మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలో బీఆర్ఎస్ పార్టీ ప్రచారం జోరుగా సాగుతుంది. ప్రతి బూత్‌లో నాయకులు, కార్యకర్తలు ఇంటింటికి తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేసి ప్రకాశ్‌గౌడ్‌ను గెలిపించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్‌గౌడ్‌కు మద్దతుగా గురువారం బాబుల్‌రెడ్డినగర్‌లో బీఆర్ఎస్ శ్రేణులు ప్రచారాన్ని చేపట్టారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మ్యానిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ జరిగిన అభివృద్ధితో పాటు అధికారంలోకి వచ్చిన అనంతరం చేసే అభివృద్ధి, సంక్షేమాలను వివరించి ఓటర్లంతా మరోసారి బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలని కోరుతున్నారు. ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి బీఆర్ఎస్ కారు గుర్తును గెలిపిస్తామని మద్దతు తెలుపుతున్నారు.


మణికొండ మున్సిపాలిటీలో ఓటర్లకు ఫోన్ చేసి పోల్ చీటీలు, ఆన్‌లైన్ ప్రచారాలను చేపట్టిన రాష్ట్ర ట్రేడ్‌యూనియన్ నాయకురాలు, బీఆర్ఎస్ నేత లక్ష్మీశ్రీ తదితరులు


మణికొండ మున్సిపాలిటీలో ఇంటింటి ప్రచారంతో పాటు పోల్ చీటీలను పంపిణీ చేస్తున్న నాయకులు


కోకాపేట గ్రామంలో ప్రచారం చేస్తున్న పార్టీ అధ్యక్షుడు నర్సింహ, నాయకులు


నార్సింగి మైనార్టీ బస్తీలో ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్న పార్టీ నాయకులు


బాబుల్‌రెడ్డినగర్‌లో బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు


బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ సుల్తాన్‌పూర్‌లో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభకు తరలివెళ్తున్న బేర బాలకిషన్, లోకసాని కొండల్‌రెడ్డి, మహేందర్‌యాదవ్ తదితరులు. – ఆర్కేపురం, నవంబర్ 23


తుక్కుగూడ మున్సిపాలిటీ, కల్వకోల్‌నుంచి సీఎం కేసీఆర్ బహిరంగ సభకు వెళ్తున్న మహిళలు, నాయకులు. – మహేశ్వరం, నవంబర్ 23

